# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 324 | పేజీలు: 6 | వెల: రూ.4/- | శుక్రవారం 27 జూన్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## నేడు పూరీ జగన్నాథుని రథయాత్ర

భువనేశ్వర్, జూన్ 26 (నమస్తే ఉదయం): భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు రానేవచ్చింది. ప్రపంచ ప్రసిద్ధికెక్కిన పూరీ జగన్నాథుని రథయాత్ర మరికొద్దిసేపట్లో ప్రారంభం కానున్నది. ప్రతి ఏటా ఆషాఢ శుద్ధ విదియ నాడు జరిగే రథయాత్రను కన్నులారా వీక్షించడానికి లక్షలాదిమంది భక్తులు వేచిచూస్తారు. జగన్నాథుడి రూపంలో ఉన్న కృష్ణుడి రథంతోపాటు ఆయన అన్న బలరాముడు, వారి చెల్లి సుభద్ర రథాలలో కొలువై భక్తులకు దర్శనమివ్వనున్నారు. లక్షలాది భక్తులు వెంటరాగా ఈ రథాలు జగన్నాథుడి భారీ ఆలయ ప్రాంగణం నుంచి అక్కడికి రెండున్నర కిలోమీటర్ల దూరంలోని గుండిచా మందిరానికి రథాలపై తరలివెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో జగన్నాథ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆయల పరిసరాలన్నీ భక్తులతో నిండిపోయాయి. ఈ వేడుకలో 12 లక్షల మందికిపైగా భక్తులు పాల్గొంటారని అంచనావేసిన అధికారులు, దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేశారు.

### భారత అమ్ములపొదిలో

## హైపర్ సోనిక్ క్షిపణి



### చైనాకు షాక్

న్యూఢిల్లీ, జూన్ 26 (నమస్తే ఉదయం)

ఇండో పసిఫిక్ ప్రాంతంలోని భూ భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో ఇండియాకు బలమైన అస్త్రం లభించనుంది. డీఆర్డీవో అభివృద్ధి చేస్తున్న ఈ క్షిపణి 8 వేల కిలోమీటర్ల పరిధి కలిగి ఉంటుంది. భారత

..మిగతా 2లో

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పరువు నష్టం కేసు

హైకోర్టులో విచారణ వాయిదా..

కేసు కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన రేవంత్

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై వ్యాఖ్యల వివాదం

పీసీసీ అధ్యక్షుడి హోదాలో

రాజకీయ ప్రసంగమేనన్న న్యాయవాది

తదుపరి విచారణను జూలై 2కు వాయిదా వేసిన హైకోర్టు

2





### ఇరాన్‌దే

## గెలుపు

అమెరికాను చెంపదెబ్బ కొట్టాం: ఖమేనీ తొలి స్పందన ఇదే!

దుబాయి: జూన్ 26 (నమస్తే ఉదయం)

ఇజ్రాయెల్- ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తొలిసారి స్పందించారు. 12 రోజుల పాటు కొనసాగిన ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌పై తమ

..మిగతా 2లో

### ఇజ్రాయెల్‌ను

## రక్షించాం

నెతన్యాహును కాపాడేది అమెరికానే : ట్రంప్

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై కొనసాగుతున్న అవినీతి విచారణను ముగించాలని ట్రంప్ డిమాండ్

2

### డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి

# అండగా నిలవాలి

మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత్ దిశగా నడిపించాలి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు




హైదరాబాద్, జూన్ 26 (నమస్తే ఉదయం)

మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్

..మిగతా 2లో



### ఆషాఢ

## బోనాల సందడి

గోల్కొండ జగదాంబికకి తొలి బోనం సమర్పణ..

క్యూ కట్టిన రాజకీయ నేతలు, భక్తులు

గోల్కొండలో బోనం సమర్పించిన కవిత


హైదరాబాద్, జూన్ 26 (నమస్తే ఉదయం)

తెలంగాణలో బోనాల పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. రాష్ట్ర పండుగ అయిన బోనాల జాతర.. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో ప్రారంభం అవుతుంది. నెల రోజుల పాటు హైదరాబాద్ నగరంలో బోనాల సందడి కొనసాగుతుంది.
ఆడపడుచులు అమ్మవారికి బోనం సమర్పించి.. సల్లంగా చూడమని వేడుకుంటారు. ఈ క్రమంలోనే.. ఈ ఏడాది కూడా బోనాల సంబురం మొదలు కాగా.. వచ్చే నెల 24న ముగుస్తాయి.
బోనాల పండుగ ప్రారంభంతో గోల్కొండ జగదాంబిక అమ్మవారికి ఆలయ అర్చకులు తొలి బోనం సమర్పించారు. బోనాల జాతర ప్రారంభం నేపథ్యంలో తొలి బోనం సమర్పణకు వివిధ పార్టీల నేతలు, భక్తులు పెద్దయెత్తున తరలివచ్చారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,

..మిగతా 2లో

### తొమ్మిదేళ్ల తర్వాత

## సీఎం కావడానికి ప్రయత్నం చేస్తా



మరోమూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్, జూన్ 26 (నమస్తే ఉదయం)

మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి

..మిగతా 3లో

## ఉద్యోగులకు శుభవార్త

రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల

దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

హైదరాబాద్, జూన్ 26 (నమస్తే ఉదయం)



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ

..మిగతా 3లో

### 345 గుర్తింపులేని

### రాజకీయ పార్టీలపై

# అనర్హత వేటు

ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం




న్యూఢిల్లీ, జూన్ 26 (నమస్తే ఉదయం)

రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345

..మిగతా 2లో



### బీఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకుంటే

## ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించండి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నిజామాబాద్, జూన్ 26 (నమస్తే ఉదయం)

స్టేట్ పాలిటిక్స్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం (జూన్ 26) నిజామాబాద్ జిల్లాలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసింది పోలీస్ వ్యవస్థనే కాబట్టి.. ఈ కేసు విచారణ పారదర్శకంగా జరగాలంటే సీబీఐకి అప్పగించాలన్నారు. పోలీసుల మీదనే పోలీసులు దర్యాప్తు జరిపితే ఎలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కు కాలేదని సీఎం రేవంత్ భావిస్తే, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలని సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని

..మిగతా 3లో

## డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి

# అండగా నిలవాలి




**మొదటి పేజీ తరువాయి...**

బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి‘ అని దిల్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ‘నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్‌లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై మాట్లాడాలనిపించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. వీరీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి. మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి. విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం‘అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. ‘వీరీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరపున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగుచేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం‘ అని అన్నారు.



## డాకింగ్ విజయవంతం

న్యూఢిల్లీ, జూన్ 26 (నమస్తే ఉదయం)

అంతరిక్ష పరిశోధన రంగంలో భారత్ మరో కీలక విజయాన్ని అందుకుంది. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో (ఐఎస్ఎస్) విజయవంతంగా అడుగుపెట్టారు. వారి వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానమయ్యే (డాకింగ్) ప్రక్రియ గురువారం సాయంత్రం విజయవంతంగా పూర్తయింది. ఈ ఘనతతో అంతరిక్ష యాత్రల్లో భారత్ తనదైన ముద్రను మరోసారి చాటింది.

వివరాల్లోకి వెళితే, యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలాండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ -విస్నీవ్‌స్కీ, హంగరీకి చెందిన టిబర్ కపులు అంతరిక్షయానం చేపట్టారు. భారత కాలమానం ప్రకారం బుధవారం (జూన్ 25) మధ్యాహ్నం 12:01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా వీరి స్పేస్‌క్రాఫ్ట్ నింగిలోకి దూసుకెళ్లింది.

దాదాపు ఒక రోజు ప్రయాణం అనంతరం, గురువారం (జూన్ 26) సాయంత్రం ఈ వ్యోమగాముల బృందం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4:03 గంటలకు స్పేస్‌క్రాఫ్ట్‌ను ఐఎస్ఎస్‌తో అనుసంధానించే డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. అనంతరం వ్యోమగాములు నలుగురూ ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా శుభాంశు శుక్లా సహా వ్యోమగాముల బృందం 14 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడపనుంది. ఈ సమయంలో వారు పలు పరిశోధనలు, ప్రయోగాలు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధనా కార్యక్రమాలకు మరింత ఊతమిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## ఆషాఢ బోనాల సందడి

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు.. ఎంపీ ఈటల రాజేందర్ బోనాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్సీలు విజయశాంతి, కవిత, బీజేపీ నేత మాధవీలత అమ్మవారికి బోనాలు సమర్పించారు. గోల్కొండ కోటలోని జగదాంబికా అమ్మవారికి బోనాలు సమర్పణకు భక్తులు భారీగా తరలివచ్చారు.

ఆషాడమాసంలో వచ్చే మొదటి గురువారం కానీ.. మొదటి ఆదివారం కానీ గోల్కొండ కోటలోని జగదాంబికా అమ్మవారికి మొదటి బోనం సమర్పిస్తారు. ఈ సారి ఆషాడ మాసంలో మొదటి గురువారం కావడంతో గోల్కొండ జగదాంబిక అమ్మవారికి బోనాలు సమర్పించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉత్సవ విగ్రహాలు, పట్టు వస్త్రాలు, నజర్ బోనం, తొట్టెల, అమ్మవారి పీఠం గోల్కొండ ప్రధాన ద్వారం దగ్గరకు చేరుకోగానే గోల్కొండ కోటలోని ప్రధాన ద్వారం దగ్గర కొబ్బరికాయలు కొట్టి బోనాలను లోపలికి ఆహ్వానించారు.

బోనాలు జాతర ప్రారంభంతో పోతురాజుల నృత్యాలు, శివ సత్తుల ఆటపాటలు, మేళ తాళాలతో గోల్కొండ కోట సందడిగా మారింది. మరోవైపు.. గోల్కొండలో బోనాల ప్రారంభంతో తెలంగాణ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు షురూ అవుతాయి. ఆషాడమాసంలో రెండో ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాలు, ఆ తర్వాత.. పాతబస్తీలోని లాల్ దర్వాజ మహాకాళి బోనాలు కొనసాగుతాయి.

### భారత అమ్ములపొదిలో

## హైపర్ సోనిక్ క్షిపణి

**మొదటి పేజీ తరువాయి...**

నావికా దళానికి కీలకంగా మారనుంది. ఇదొక సబ్ మెరీన్ లాంచ్డ్ బాలిస్టిక్ క్షిపణి. ఇండియాకు చెందిన సముద్ర ఆధారిత అణు వ్యూహానికి మూలస్థంభం కానుంది.కే 6 హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి అభివృద్ధి 2017 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. త్వరలో పూర్తి కానుంది. భారతదేశ క్షిపణులకు చెందిన కే సిరీస్‌లో ఇది చాలా అత్యాధునికమైంది. ఇండో చైనా సముద్ర ఉపరితలంపై చైనా నుంచి ఎదురౌతున్న ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ క్షిపణి రూపుదిద్దుకుంటోంది. చైనా ప్రస్తుతం జేఎల్ -3 తో అమర్చిన టైప్ 094, టైప్ 096 లను సముద్రంలో మోహరిస్తోంది. ఈ ముప్పును ఎదుర్కొనేందుకు ఇండియా కే 6 క్షిపణి అభివృద్ధి చేస్తోంది. ఇది గంటకు 9,261 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. శత్రుదేశాలు స్పందించేలోగా దాడి చేస్తుంది. హిందూ మహాసముద్రంలోని సురక్షిత ప్రాంతాల నుంచే లక్ష్యాల్ని ఛేదించవచ్చు.ఈ క్షిపణిలో మూడు దశల ఘన ఇంధన వ్యవస్థ ఉంటుంది. పేలోడ్ సామర్థ్యం 2-3 టన్నులు. 12 మీటర్ల పొడవు, 2 మీటర్ల వెడల్పు ఉంటుంది. ఇందులో మల్టిపుల్ ఇండిపెండెంట్ టార్గెటెబుల్ రీ ఎంట్రీ వెహికల్ టెక్నాలజీ ఉంటుంది. దాంతో విభిన్న లక్ష్యాలపై విభిన్న వార్‌హెడ్స్ పంపించగలదు. ఈ క్షిపణి పూర్తయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, యూకే దేశాల సరసన చేరుతుంది. త్వరలో రానున్న ఎస్ 5 అణు సబ్‌మెరీన్‌ల కోసం ప్రత్యేకం గా ఈ క్షిపణి తయారవుతోంది. ఈ సబ్‌మెరీన్లు 12-16 కే 6 క్షిపణుల్ని మోహరించగల సామర్థ్యం కలిగి ఉంటాయి.కే 6 హైపర్ సోనిక్ క్షిపణి చైనాకు చెందిన జేఎల్ 2 ( 7 వేల కిలోమీటర్లు ) జేఎల్ 3 ( 9 వేల కిలోమీటర్లు) లకు దీటుగా ఉంటుంది. ఇప్పటికే 5-6 వేల కిలోమీటర్ల సామర్థ్యం కలిగిన కే 4 క్షిపణి నావికా దళంలో ఉంది.

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

**మొదటి పేజీ తరువాయి...**


గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

## ఇజ్రాయెల్‌ను రక్షించాం

### నెతన్యాహును కాపాడేది అమెరికానే : ట్రంప్

### ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై కొనసాగుతున్న అవినీతి విచారణను ముగించాలని ట్రంప్ డిమాండ్

న్యూఢిల్లీ, జూన్ 26 (నమస్తే ఉదయం)



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై కొనసాగుతున్న అవినీతి విచారణను తక్షణమే రద్దు చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్‌ను రక్షించామని, ప్రధాని నెతన్యాహును కాపాడేది అమెరికా అని పేర్కొన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. జూన్ మొదటి వారంలోనే నెతన్యాహుపై అవినీతి విచారణ ప్రారంభమైంది. ఇరాన్‌తో యుద్ధం కారణంగా ఆగిపోయిన విచారణను తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్‌పై ఇటీవల చేసిన దాడులను ప్రస్తావిస్తూ ఇజ్రాయెల్ చరిత్రలోనే గొప్ప క్షణాలల్లో ఇది ఒకటి ట్రంప్ అభవర్ణించారు. ‘గొప్ప యుద్ధకాల ప్రధానమంత్రిపై ఇజ్రాయెల్ తన కుట్రను కొనసాగిస్తోందని విని నేను షాక్ అయ్యా. నెతన్యాహు ఓ యోధుడు. బహుశా ఇజ్రాయెల్ చరిత్రలో మరే యోధుడు లేరు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నాయకత్వానికి ఆయన ఘనత ఇచ్చారు. ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని పూర్తిగా నిర్మూలించాం. తర్వలోనే ప్రపంచంలో అతిపెద్దది, అత్యంత శక్తివంతమైన అణ్వాయుధాలలో ఒకదాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం’ అని ట్రంప్ అన్నారు.

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై అనేక కేసుల్లో లంచం, మోసం వంటి అభియోగాలు రాజకీయంగా ప్రేరేపించారని ట్రంప్ అన్నారు. 2020 నుంచి కొనసాగుతున్న ఈ కేసులో సోమవారం కోర్టుకు పిలిపించారని నాకు ఇప్పుడే తెలిసింది. ఇజ్రాయెల్ కోసం చాలా చేసిన వ్యక్తిపై ఇలా చేయడం నాకు ఊహించలేనిది. నెతన్యాహు విచారణను వెంటనే రద్దు చేయాలి. రాష్ట్రం కోసం చాలా చేసిన గొప్ప హీరోకి క్షమాపణ చెప్పాలి. ఇజ్రాయెల్‌ను కాపాడింది అమెరికానే. ఇప్పుడు నెతన్యాహును కాపాడేది అమెరికానే’ అని ట్రంప్ అన్నారు. .

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ప్రస్తుతం మూడు వేర్వేరు అవినీతి ఆరోపణలపై విచారణలో ఉన్నారు, వీటిని కేసు 1,000, 2,000, 4,000 అని పిలుస్తారు. వీటిలో లంచం, మోసం మరియు నమ్మక ఉల్లంఘన ఆరోపణలు ఉన్నాయని ఏజెన్సీ నివేదించింది. వీటిని నెతన్యాహు నకిలీ ఆరోపణలు అని ఖండిస్తూ వస్తున్నారు. వాటితో పాటు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు కూడా ఇజ్రాయెల్ ప్రధానమంత్రిపై అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది.

## ఇరాన్‌దే గెలుపు

**మొదటి పేజీ తరువాయి...**

దేశమే విజయం సాధించిందని ఆయన ప్రకటించారు. అలాగే, అమెరికా స్థావరాలపై దాడి చేయడం ద్వారా అగ్రరాజ్యానికి గట్టి చెంపపెట్టు లాంటి సమాధానం ఇచ్చామని వ్యాఖ్యానించారు. జూన్ 19 తర్వాత తొలిసారిగా ఇరానియన్ స్టేట్ టెలివిజన్‌లో ఖమేనీ వ్యాఖ్యల వీడియో ప్రసారమైంది. అమెరికా జోక్యం చేసుకోకపోతే ఇజ్రాయెల్ నాశనమవుతుందని అగ్రరాజ్యం భావించడం వల్లే ఈ యుద్ధంలో జోక్యం చేసుకుందన్నారు. అయితే, ఈ యుద్ధం వల్ల అమెరికా ఎటువంటి ప్రయోజనం సాధించలేకపోయిందని ఎద్దేవా చేశారు.

### ‘రైజింగ్ లయన్’ నుంచి ‘మిడ్‌నైట్ హ్యామర్’ వరకు.. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం సాగిందిలా!

“ఇస్లామిక్ రిపబ్లిక్ విజయం సాధించింది. అమెరికాను చెంపదెబ్బ కొట్టింది. సోమవారం ఖతార్‌లో అమెరికా కీలక స్థావరాల్లో ఒకటైన అల్ ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది. ఇందులో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను యాక్సెస్ చేయగలదు. అవసరమనుకుంటే దాడులూ చేయగలదు. భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు పునరావృతం కావొచ్చు. ఏదైనా దురాక్రమణ జరిగితే.. శత్రువు కచ్చితంగా భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది” అని ఖమేనీ హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి రోజులు గడుస్తున్నా అలీ ఖమేనీ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఎక్కడ ఉన్నారంటూ వస్తోన్న వార్తల నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు.

### ఎస్సీఓ భేటీలో

## భారత్ సంచలనం

న్యూఢిల్లీ, జూన్ 26 (నమస్తే ఉదయం)

అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది. సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్ సీఓ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. “ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్ సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవు” అని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించరాదని ఆయన పిలుపునిచ్చారు. ఈ చైనా పర్యటనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై

## పరువు నష్టం కేసు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రకటించింది.

గత లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డి బీజేపీ పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వాసం వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధుల కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో, కింది కోర్టులో తనపై నమోదైన కేసును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

రేవంత్ రెడ్డి తరపు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రసంగించారని, అది కేవలం రాజకీయపరమైన ప్రసంగం మాత్రమేనని కోర్టుకు తెలిపారు. ఈ వ్యాఖ్యలను వ్యక్తిగత దూషణగా పరిగణించరాదని, అందువల్ల ఈ కేసును కొట్టివేయాలని అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేసింది.

## రంగారెడ్డి జిల్లాలో బీజేపీ ఆధ్వర్యంలో

# లక్ష మొక్కలు నాటుతాం



బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీ లో మొక్కలు నాటుతున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

### పంతంగి రాజభూపాల్ గౌడ్

బుద్వేల్, జూన్ 26(నమస్తే ఉదయం): బీజేపీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జూలై 2వ తేదీ వరకు ఒక లక్ష మొక్కలు నాటడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. ఇప్పటి వరకు 70 నుంచి 80వేల మొక్కలను నాటడం జరిగిందన్నారు. మిగతా మొక్కలను కూడా సాధ్యమైనంత త్వరగా నాటాలని కార్యకర్తలకు సూచించారు. రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి డివిజన్-2 లలో ఆయా డివిజన్ల అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్, సూరెడ్డి వినయ్ రెడ్డి అధ్వర్యంలో బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ, గగన్ పహడ్ ప్రాంతాలలో ఆయన పార్టీ నాయకులతో కలసి మొక్కలు నాటారు. పర్యావరణం బాగుంటేనే మానవ సమాజం బాగు ంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వై శ్రీధర్, ఎన్.మల్లారెడ్డి, జోగి రవి. అడికె రాజు, పి.మల్లేశ్ యాదవ్, బొక్క బాల్ రెడ్డి, కోరని సదానంద్, డి.సత్యనారాయణ ముదిరాజ్, మేకల వనితారెడ్డి, బండారి బాలక్రిష్ణ, షాబాద విజయ్ కుమార్, వెంకటరమణ గుప్తా. బొమ్మరాజు నర్సింహ్మ, సులిగె వెంకటేశ్, నర్సిరెడ్డి, మల్లేష్ చారి, కోరని క్రాంతి, జి. బాబు రావు, శ్రీకాంత్ రెడ్డి, రజనీ కాంత్, రాఘవేంద్ర చారి ,గుంటి రాజకుమార్,తిరుమలేష్,రజినిగుప్త,మాగణి శివ,పద్మావతి,పవన్ రాజ్,రాకేషగౌడ్,ప్రకాష్ నాయక్,విజయ్ యాదవ్,తుంగ ఇంద్ర రెడ్డి ,సరిత రెడ్డి ,సాయి,రాజ శేఖర్ రెడ్డి, పవన్ ,పి సుధాకర్ రెడ్డి ,వంశీ ,మరియు నాయకులు పాల్గొన్నారు



గగన్ పహడ్‌లో మొక్కలు నాటుతున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్



#### బీఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకుంటే

## ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించండి

మొదటి పేజీ తరువాయి...

బీజేపీ ఇప్పటికే కోర్టును ఆశ్రయించిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి బదిలీ చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటుందని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా దుర్మార్గంగా వ్యవహరించి వ్యక్తుల వ్యక్తిగత భద్రతను దెబ్బతీశారని ఫైర్ అయ్యారు. బీజేపీ ఎంపీ అర్వింద్ చొరవ, కృషితో ప్రధాని మోడీ నిజామాబాద్‌లో పసుపు బోర్డును ప్రకటించారన్నారు. మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాల సీఎంలు పసుపు బోర్డు వారి రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని కోరినా.. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలోనే ఏర్పాటు చేసిందన్నారు. పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్‌కు చెందిన పల్లె గంగారెడ్డిని నియమించారని పేర్కొన్నారు. పసుపు రైతుల్లో జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. పసుపుకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడమే టార్గెట్‌గా ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారు.

## తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి ప్రయత్నం చేస్తా

మొదటి పేజీ తరువాయి...

కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విరీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.ద

## ఉద్యోగులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి...

హయాంలో పెండిరగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండిరగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిరదని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండిరగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడిరచారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండిరగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండిరగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రైతులకు రైతుబంధు ఎందుకు వేయ లేదో చెప్పాలి


#### రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్,జూన్26(నమస్తే ఉదయం) బీఆర్ఎస్ పార్టీ అల్టిమేటానికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ పి.కార్తీక్ రెడ్డి అన్నారు.గురువారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణలో అన్ని జిల్లాలలో రైతుబంధువేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం,శంషాబాద్ మండలాలతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న వ్యవసాయ భూములు ఉన్న రైతులకు ఎందుకు రైతుబంధు వేయలేదని మండిపడ్డారు.ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న వ్యవసాయ రైతులకు 12 గంటల లోపల రైతుబంధు వేయకుంటే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తానని చెప్పిన 12 గంటల లోపుని 50 శాతం రైతులకు రైతు బంధు వేయడం జరిగిందని తెలిపారు.మిగతా వారికి సైతం రైతుబంధును బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతు బంధువు వేయాలని కోరారు.లేకుంటే త్వరలోనే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని కార్తీక్ రెడ్డి వివరించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గాలికి వదిలేసిందన్నారు.కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదని పేదలను దోచుకునే పాలన అన్నారు.రైతు భరోసా,ఆరు గ్యారెంటీలు,420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు.కార్తీక్ రెడ్డితో పాటు మైలార్ దేవులపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,గెల్లు శ్రీనివాస్,నోముల రాముయాదవ్ పాల్గొన్నారు.



అత్తాపూర్ శివాజీనగర్ లో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరుతు గురువారం రాజేంద్రనగర్ జలమండలి జనరల్ మేనేజర్ సాయిలక్ష్మీ కి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ అత్తాపూర్ డివిజన్ సీనియర్ నాయకుడు వనం శ్రీరాం రెడ్డి బంగి శ్రీనివాస్, శివకుమార్, శంకర్, విశ్వనాథ్, మారుతీరావు, సంధ్య, రాములమ్మ, విజయ్ తదితరులు

- బుద్వేల్, నమస్తే ఉదయం




వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఉద్యాన శాస్త్రవేత్తలు, విద్యార్థులు

## తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉచిత ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌పై ఐఐటి బాంబే వర్క్‌షాప్

బుద్వేల్, జూన్ 26(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థుల కోసం గురువారం హార్టికల్చర్ పై ఉచిత ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ పై వర్క్‌షాప్ నిర్వహించబడింది. హార్టికల్చర్ కోసం ఉచిత ఓపెన్ సోర్స్ జియోస్పేషియల్ సాఫ్ట్‌వేర్ యొక్క అధునాతన అనువర్తనాలపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం హార్టికల్చర్‌లో ఐ టి, ఐ సీ టీ, రిమోట్ సెన్సింగ్ , జీ ఐ ఎస్ మార్గాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం సహకార పరిశోధన మరియు విద్యార్థి-కేంద్రీకృత ఇంటర్న్‌షిప్ మొదలైన అవకాశాలను, ముఖ్యంగా ఓపెన్ సోర్స్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ రీసెర్చ్ డొమైన్‌లో అన్వేషిస్తోందని దండ రాజిరెడ్డి అన్నారు. ఐ ఐ టి బాంబే లోని ఫోసీ జి ఐ ఎస్, నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ త్రూ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ జాతీయ సమన్వయకర్త డాక్టర్ మొహమ్మద్ కాసిం ఖాన్, ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్, అందుబాటులో ఉన్న మార్గాలపై నవీకరణలతో కూడిన కీలక ఉపన్యాసం ఇచ్చారు. కార్యాచరణ దశలు, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ నిర్మాణం, అధ్యాపకులు మరియు విద్యా మరియు పరిశ్రమలలోని సంస్థలకు శిక్షణ అవకాశాలు, ఉద్యానవన పరిశోధన మరియు మ్యాపింగ్ వనరుల కోసం ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడంపై ఆయన మాట్లాడారు. ఫోసి జి ఐ ఎస్ ప్రాజెక్ట్, ఐ ఐ టీ బాంబే అర్హులైన విద్యార్థుల కోసం ఒక ప్రత్యేకమైన రిమోట్ ఇంటర్న్‌షిప్ కార్యాచరణను, అధ్యాపకులకు నేపథ్య సెషన్‌లను అందిస్తోంది అని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయ కన్సల్టెంట్ డాక్టర్ వీరాంజనేయులు మాట్లాడుతూ విద్య కోసం ఐ సీ టి దరఖాస్తుల అవలోకనాన్ని తెలిపారు. విద్యార్థుల కోసం సాఫ్ట్‌వేర్ ఆధారిత ఐ సీ టి లతో కలిపి హార్టికల్చర్ బేస్‌తో గ్రాడ్యుయేట్‌లకు మెరుగైన కెరీర్ అవకాశాలు సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని హార్టికల్చర్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రశాంత్ మాట్లాడుతూ, అన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించబడ్డాయని విద్యార్థులు అవకాశం ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా, జ్యూరీ శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం 'ఆస్పిరింగ్ విశ్వవిద్యాలయం' కింద ఎంపిక కాబడిందని డాక్టర్ ఖాన్ వెల్లడించారు. నేషనల్ జియోస్పేషియల్ అవార్డులలో యూనివర్సిటీ విభాగంలో, 2025 జూలై 17 న జరగనున్న ప్రదానోత్సవం లో విద్యాలయానికి అవార్డు ప్రధానోత్సవం జరగనుందని చెప్పారు. రాబోయే నేషనల్ జియోస్పేషియల్ హార్టికల్చర్ హ్యాకథాన్‌లో ఉద్యాన విశ్వవిద్యాలయం నాలెడ్జ్ పార్టనర్‌గా కూడా చేరనుంది అన్నారు మోజెర్లలోని కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగాం సైదయ్య, డాక్టర్ ఎం. శ్రీనివాస్, అశ్విన్, ప్రొఫెసర్లు మరియు విద్యార్థులు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి ఇంట్లో పనిచేస్తా.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని

## లక్షా ముప్పై వేలు తీసుకుని ఉడాయించిన యువకుడు

బుద్వేల్, జూన్ 26(నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో పని చేస్తానని చెప్పి అనిల్ అనే వ్యక్తి తన వద్ద పలు ధపాలుగా ఒక లక్షా ముప్పైవేల రూపాయలు తీసుకుని కనిపించకుండాపోయాడని మెట్టు గట్టయ్య అనే వ్యక్తి ఈ నెల 20న రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ సంఘటన వివరాలు ఈ విదంగా ఉన్నాయి%ౌ%.. రాజేం ద్రనగర్ సర్కిల్ ఉప్పర్పల్లిలోని పీఆర్ఎన్ అపార్ట్మెంట్ లో పనిచేస్తున్న మొట్టు గట్టయ్య అనే వ్యక్తి తో పరిచయం చేసుకున్న అనిల్ అనే యువకుడు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో పనిచేస్తానని నమ్మబలికి డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల సర్వే జరుగుతుందని చెప్పి గట్టయ్య ను నమ్మించాడు. మొదటగా అధార్ కార్డు జిరాక్సు తీసుకుని రూ. 1500లు తీసుకున్నాడు. ఆ తర్వాత రూ.18వేలు, ఆ తర్వాత పలు దపాలుగా రూ. 1.3లక్షలు తీసుకున్నాడు. గట్టయ్య కుటుంబ సభ్యులను నమ్మించడానికి ఒక సారి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇంటి ముందు గల ఓ ఇంట్లోకి తెలుసుకుని అనిల్ ఫోన్ నెంబర్ 9100898602 కు ఎన్ని సార్లు ఫోన్ చేసినతీయడం లేదు. దీంతో గట్టయ్య రాజేంద్రనగర్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

# డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి

## డ్రగ్స్‌పై పోరాటం సలిపేందుకు యువత సైనికులు లాగా సన్నద్ధం అవ్వాలి



జనగామ, జూన్ 26 (నమస్తే ఉదయం): జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జనగామ చౌరస్తా లో ఏర్పాటు చేసిన ర్యాలీని డిసిపి రాజమహేంద్ర నాయక్,ఏఎస్పి. పండరి నితిన్ చేతన్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా బస్టాండ్ చౌరస్తా లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నెహ్రూ చౌక్ మీదుగా కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని డ్రగ్స్ ఫ్రీ సమాజం కోసం జాగృతి పోస్టర్ ని ఆవిష్కరించారు. విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై మత్తు పదార్థాల పట్ల విరక్తిని కలిగించేలా వీడియోలను ప్రదర్శించి అవగాహన పరిచారు.డ్రగ్స్ వ్యతిరేక సంతకాల ప్రచారం, డ్రగ్స్ కు నో జీవితానికి ఎస్ అనే నినాదం ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... యువత డ్రగ్ రహిత సమాజం కొరకు ఉద్యమంలా పోరాడాలని, ప్రతి విద్యార్థి యుద్ధ సైనికుడుగా సమరం సాగించాలని పిలుపునిచ్చారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాచారం అందించుటలో ప్రతి ఒక్కరు సహకారం అవసరమన్నారు. డ్రగ్స్ వినియోగిస్తున్న వారి వివరాలను తెల్ల కాగితంపై రాసి పోస్ట్ బాక్స్ లో వేయాలన్నారు. అలాగే ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ఇస్తామన్నారు.డ్రగ్ అలవాటుగా మారితే సమాజం భ్రష్టు పట్టిపోతుందని, యువత పెడ ద్రోవన పడుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.అందుచేత డ్రగ్స్ వినియోగ ప్రాంతాలైన బస్టాండ్ రైల్వే స్టేషన్స్ వంటి ప్రాంతాల్లో యువత నిఘా పెంచి అరికట్టేందుకు సహకరించాలన్నారు. అదేవిధంగా ట్రాఫికింగ్ దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నామని పిల్లలు, మహిళలు అక్రమ రవాణా కాకుండా అనుమానితుల వివరాలు తెలియజేస్తూ నిరంతరం అప్రమత్తతో ఉండాలన్నారు.డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ... డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. విద్యార్థుల అవగాహన కొరకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.కేజీబీవీ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.మత్తు పదార్థాలను దరిచేరనీయమని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జునరావు, పోలీస్ శాఖ అధికారులు, సైకాలజిస్టులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భాంధవుడు సీఎం రేవంత్

కూకట్‌పల్లి, జూన్ 26 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు రైతుబంధు రైతు భరోసా సంవత్సరానికి రూ.10,000 నుంచి పెంచి 12 వేల రూపాయలు చొప్పున రైతులకు అందజేయడం అభినందనీయం అన్నారు. రైతులకు సరియైన సమయంలో రైతు బరోసా బ్యాంకులో జమచేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరి నాట్లు వేసుకునే సమయానికి రైతుబంధు డబ్బులు సరైన సమయానికి వచ్చినందుకు తెలంగాణ రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపామని అన్నారు. ఈ సందర్భంగా రైతు బిడ్డ పురందరరెడ్డి మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రైతులకు రైతుబంధు రైతు భరోసా అందజేయాలని కోరుచున్నామని, ఈ మేరకు పాలాభిషేకం కార్యక్రమంలో రైతు బిడ్డలు పురేందర్ రెడ్డి, ఆర్. రామచంద్ర రావు, సంజీవరెడ్డి పాల్గొని పాలాభిషేకం చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వి. తాండవ కృష్ణ, జి. ప్రసాద్, మూర్తి, లింగయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వరరావు, కిషోర్, పురుషోత్తం, భాస్కర్, నాగేశ్వరరావు, శ్రీను, చల్లారావు, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, వేణు, నరేందర్ రెడ్డి, రిత్విక్, రాఘవేందర్, రవికుమార్ షా తదితరులు పాల్గొని పాలాభిషేకం చేశారు.



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాయించి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు పురం రెడ్డి బృందం

# పీడితవర్గ ఐక్యతకు అడ్డుగా ఉన్న కుల అసమానతలపై పోరాడాలి

### బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలు

### కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు




కె వి పి ఎస్ శిక్షణ తరగతి కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు

జనగామ, జూన్ 26 (నమస్తే ఉదయం):పీడితవర్గ ఐక్యతకు అడ్డుగా ఉన్న కుల అసమానతలపై పోరాడాలని సామాజిక శక్తులు వర్గపోరాటాలలో మమేకం కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం కెవిపిఎస్ జనగామ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు లింఘాల ఘనపూర్ మండలం వనపర్తి లోని శ్రీలక్ష్మి గార్డెన్స్ లోఘనంగా క్లాసుల ప్రారంభించినారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టీ స్కైలబ్ బాబు క్లాసును బోధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనుధర్మ శాస్త్రాల పేరుతో మానసిక చట్టాలు చేసి దేశాన్ని ఆధ్యాత్మిక దోపిడీ చేశారని విమర్శించారు. పెట్టుబడిదారులు భూస్వాములు కలిసి కులవ్యవస్థ ను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు పేదలు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడకుండా విచ్ఛిన్నం చేస్తున్నారని చెప్పారు నిచ్చెన మెట్ల వ్యవస్థ ద్వారా కింది కులాలను పైకులాలను అత్యంత హీనమైన స్థితిలో చూస్తున్నారని కుల వ్యవస్థ వలన సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు. మనుషులను మనుషులుగా చూసి పరిస్థితులు లేవని తెలియజేశారు. దళితులు సామాజిక ఆర్థిక సమానత్వం కోసం అంటరానితనం పోవాలని ఆత్మగౌరవంగా జీవించాలని కుల నిర్మూలన ప్రధాన లక్ష్యంతో సంఘం ఏర్పడిందని అన్నారు దళితులు ఎదుర్కొంటున్న 56 రకాల వృక్షా రూపాలను గుర్తించి వాటిపై అనేక సామాజిక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించామని తెలిపారు దళితులపై జరుగుతున్న దాడులు హత్యలు అత్యాచారాలు వివక్ష రూపాలను అరికట్టడానికి ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఉండాలని పోరాటాల నిర్వహించి ప్రభుత్వంతో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయించిందినీ కెవిపిఎస్ అని అన్నారు. ఇటీవల కాలంలో దళితుల మైనారిటీల అభ్యుదయ శక్తులపై దాడులు దౌర్జన్యాలు హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దేశ సమైక్యతకు విఘాతం కలిగిస్తున్న మతోన్మాదాన్ని అనువాదాన్ని నిర్మూలించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. దళితులకు సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేశారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నిర్వీర్యం చేశారని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క లబ్ధిదారునికి కూడా రుణం ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఇండస్ట్రియల్ ద్వారా ఇచ్చే రుణాలను నిలిపివేశారని గత నాలుగు సంవత్సరాలుగా సబ్సిడీలు రావడం లేదని అన్నారు. నిరుద్యోగ యువకులకు సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులు పేదలకు దొరకడం లేదని సరియగు కూలీ ఇవ్వడం లేదని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో సమస్యలపై ఉద్యమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుబాటులో లేదని ప్రభుత్వ దవాఖానాలలో సర్వేలు నిర్వహించి పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడానికి పోరాడుతామని తెలిపారు. ఈ శిక్షణా తరగ తులకు ప్రిన్సిపల్ గా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం వ్యవహరించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య, పల్లేర్ల లలిత, జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం యాదగిరి,పట్టణ కార్యదర్శి బోట్ల శ్రవణ్,మండల కార్యదర్శి గందమల మనోహర్,మహిళ కో కన్వీనర్ ఎండీ హతియ సుల్తన,నాయకులు గోగుల లక్ష్మి,లక్క మంజుల,మెడ శోభ,కనుగంటి విజయ,మబ్బు భాగ్య,తెప్పరపు లావణ్య,శిరిగిరి కృష్ణయ్య,ఏళ్ల క్రాంతి,కాకర్ల పద్మ,కొమ్ము శిరీష,పికిలి భాగ్య,చింత యాదగిరి,నగిల్ల పెంటయ్య,శిరిగిరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మకుంట అభివృద్ధి పనులను

# వేగవంతం చేయాలి

### నిత్యం రివ్యూ, పర్యవేక్షణ చేస్తున్న కలెక్టర్

### పంచతంత్ర థీమ్ తో పార్క్

### జనగామ పట్టణంకి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, జూన్ 26 (నమస్తే ఉదయం): జనగామ పట్టణానికి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్ గా కనపడేలా అభివృద్ధి పనులు జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంట ను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేయాలనీ,సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి,నెల రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు,వాకింగ్ ఏరియా , లైటింగ్, ఫెన్సింగ్,ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాల వల్ల చెరువు పూడికతీత పనులు ఆలస్యం కావడం వల్ల సివిల్ వర్క్స్ చేసేందుకు వీలు కాలేదని.. ఇప్పుడు వర్షాలు తగ్గడంతో పూడికతీత పనులు పూర్తయ్యాయని.. దీంతో సివిల్ వర్క్స్ వేగవంతం కావాలన్నారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి.. పట్టణ వాసులకు బతుకమ్మ కుంటని వాడుకలోకి తీసుక రావాలన్నారు ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,డి ఈ రాజ్ కుమార్, ఏఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాధాకృష్ణ

జనగామ, జూన్ 26 (నమస్తే ఉదయం): జిల్లాలోని స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్ గా రాధాకృష్ణ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ , జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే ను అందజేశారు.

# పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

### భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య

ముంబై: భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ‘ చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి‘ అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: పోలీసులు



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న అత్తాపూర్ ఎస్ ఐ జయరాజ్




మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలంటూ అత్తాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ




రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తున్న పోలీసులు

బుద్వేల్, జూన్ 26(నమస్తే ఉదయం) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు, ఎస్ జయరాజ్ లు అన్నారు. నిషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో బాగంగా శేరిలిం గంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ ఉమారాణి అధ్వర్యంలో అత్తాపూర్ , శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సూచనలు, సలహాలు అందజేశారు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వలన ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. వాటితో కుటుంబ సమస్యలు వస్తాయని. నేరాలు చేయడానికి ప్రేరేపితులౌతారన్నారు. జీవితాలు నాశనం అవుతాయని వాపోయారు. సమాజంలో ఉన్న విద్యా వంతులు, యువజన సంఘాల సభ్యులు యువత చెడు మార్గంలో పయనించకుండ చూడాల్సిన అవసరం ఉందన్నారు. దేశాభివృద్ధిలో యువత పాల్గొనే విదంగా వారిని చైతన్యం చేయాలన్నారు. అందుకే విద్యా సంస్థలలో అవగాహన కార్యక్రమాలు, నాటకాల ద్వారా చైతన్యం, పోస్టర్లు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే ఆవరాలు గురించి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ లేని సమాజం ను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాశాఖాధికారి శంకర్ రాథోడ్. శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ఎవరైన మత్తు పదార్థాల బారిన పడినారని తెలిస్తే వారికి అవగాహన కల్పించాలని రాజేంద్రనగర్ షీ టీమ్స్ ఇంచార్జి ప్రకాశ్ రావు అన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మత్తు పదార్థాల నివారణ దినోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాష్ రావు మాట్లాడుతూ, తల్లిదం డ్రులు మత్తుకు బానిసలైతే వారి కుటుంబాలు, వారి బిడ్డలు నాశనమౌతారన్నారు. యువకులు మొదటగా సిగరేట్లు త్రాగుతున్నారని, దాని తర్వాత మత్తు పదార్థాలు సేవిస్తున్నారని. ఆ తర్వాత గంజాయి కి అలవాటు పడుతున్నారన్నారు. అలాంటి అలవాట్లు ఉన్న వారి కుటుంబాలు నాశనమౌతాయని, అలవాట్లతో ఉన్న వారు దిక్కులేని వారౌతారన్నారు. అందుకు కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు సేవిస్తే అనేక రకాల వ్యాధులు వస్తాయన్నారు. విద్యార్థులందరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో కారు నడుపి బీభత్సం సృష్టించిన యువకుడు



ఉప్పర్ పల్లి నుంచి అత్తాపూర్ వరకు స్తంభించిన ట్రాఫిక్




ధ్వంసమైన కారు

### నిషా ముక్త భారత్ రోజే ఈ సంఘటన

బుద్వేల్, జూన్ 26(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో గురువారం ఒకవైపు నిషా ముక్త్ భారత్ పై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. మరో వైపు 20 సంవత్సరాల యువకుడు ఫుల్ గా మద్యం సేవించి కారును నడుపుతు రోడ్డుపైన పులువురి వాహనాలను ఢీ కొం టు అత్తాపూర్ ఈశ్వర్ థియోటర్ సమీంపంలో రోడ్డు డీవైడర్ ను ఢీ కొని అగిపోయాడు. కారులో ఉన్న బెలూన్స్ తెరుచుకోవడంతో అతనికేమి ప్రమాదం కాలేదు. కారు మాత్రం పూర్తిగా ద్వంసం అయిపోయింది. ఈ సంఘటన తో ఉహర్ పల్లి నుంచి అత్తాపూర్ వరకు ట్రాపిక్ గంట సేపు స్థం బించి పోయింది. వాహనదారులు బెంబేలెత్తిపోయారు. చింతల్ మెట్ ప్రాంతానికి చెందిన అప్సర్ షా అనే వ్యక్తి సంగారెడ్డి కి చెందిన కలీముల్ల అనే స్నేహితుని దగ్గర నుంచి టీఎస్ 15ఎఫ్ జీ 4771 నెంబరు కారును పని ఉందని తీసుకుని వచ్చాడు. కారును ఇంటి ముందు ఆపి ఉంచాడు. అఫ్సర్ షా చూడనప్పుడు అయన తమ్ముడు మహబూబ్ షా (20) త్రాగిన మత్తులో కారు తీసుకుని ఉప్పరపల్లి వైపు బయలుదేరాడు. అతనికి కారు నడపడం సరిగ్గా రాకపోవడంతో చిం తల్మెట్ నుంచి ఉ ప్పరపల్లి వచ్చే మార్గంలో పలువురు ద్విచక్రవాహనదారులకు తగిలించుకుం టు ముందుకు పోనిచ్చాడు. ఉప్పర్ పల్లి నుంచి ఆత్తాపూర్ మార్గంలో ద్విచక్రవాహనదారులకు, ఆటోలకు ఢీ కొంటు అత్తాపూర్ ఈశ్వర్ థియోటర్ దగ్గర రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లను ఢీ కొని కారు ఆగిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని బెలూన్ లు తెరచుకోవడంతో మహబూబ్ పాషా కు ఎలాంటి గాయాలు కాలేదు. కారు మాత్రం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఆ రోడ్డున పోయే వారు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మహబూబ్ పాషా కు దేహశుద్ధి చేశారు. పోలీసులు వచ్చి కారును, మహబూబ్ పాషా ను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.

# ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో స్పష్టత ఇవ్వాలి

**ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది.**
**నిన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏ హెూదాలో హాజరయ్యారు.**
**నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**




మీడియాతో మాట్లాడుతున్న రంజిత్ కుమార్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 26(నమస్తే ఉదయం) గద్వాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో స్పష్టత ఇవ్వాలని, స్థానిక ఎమ్మెల్యే ఆ పార్టీలో ఉన్నారో ఆ దేవుడికే తెలియదని లినడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఎద్దేవా చేశారు. గురువారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... గద్వాల నియోజకవర్గంలో ప్రజల ఓట్ల చేత ఎన్నుకోబడిన స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వర్గ పోరుతో పోటీపడి నడిగడ్డ అభివృద్ధిని మరిచిపోయారని వర్గపోరు మానుకొని ముందు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెలిపారు. బుధవారం గద్వాలలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ పెద్దల సమక్షంలో జరిగిన సమావేశంలోని గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీ నాయకుడిగా హాజరయ్యారో తెలపాలని ప్రశ్నించారు. మీ ఇంటి దగ్గర కాంగ్రెస్ పెద్దల ఫోటోలు కట్టుకుని సమావేశంలో పాల్గొన్న మీరు గతంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలలో నా అనుమతి లేకుండా నా ఫోటోను వాడారని గద్వాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని మరిచారా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీపై గెలిచి అభివృద్ధి కోసం వెళ్తున్నానని చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరి నియోజకవర్గ ప్రజలను మోసం చేసే కుట్రలు బహిరంగంగా కనిపిస్తున్నాయని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే రాత్రి ఎక్కడ ఉంటారో పగలు ఎక్కడ ఉంటారు దేవుడికే తెలియని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. గద్వాల ప్రజలు ఎమ్మెల్యే భూటాకాన్ని తెలుసుకోవాలని మీరు కాకుండా వేరే బహుజన నాయకుడు ఈ రకంగా చేస్తే మాత్రం అనేక రకాలుగా రాళ్లు విసురుతారని, ఇలాంటి నాయకుల వ్యవహార తీరుపై ప్రజలు నిలదీయాలని అన్నారు. ఇలాంటి నాయకులకు ఏ పార్టీ వత్తాసు పలికినా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అభివృద్ధి సంక్షేమమని అనేక రకాలుగా బూటకానికి తెరలేపి, నియోజకవర్గం ప్రజలను మోసానికి గురి చేస్తూ, ఎవరికి కూడా నిజమైన పేదలకు సంక్షేమ ఫలాలు అందానీయకుండా స్థానిక ఎమ్మెల్యే కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి మీ పాలనలో నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చూపెట్టాలని, మీ రాజకీయ స్వలాభం కోసం నియోజకవర్గంలో ఉన్న ప్రజలను మోసం చేసే కపట నాటకాలను మానుకోవాలని, లేనియెడల వచ్చే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు మీరు ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా బహిరంగంగా తేల్చి చెప్పాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి,వెంకట్రాములు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, నాయకులు తిమ్మప్ప,చిన్న రాముడు, వెంకటేష్, ఆశన్న,గోపాల్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌కు దూరంగా ఉండి యువత భవిష్యత్తును కాపాడుకోవాలి:

## మంత్రి సీతక్క

వరంగల్ జూన్ 26 (నమస్తే ఉదయం బ్యూరో): మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి సీతక్కఅన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మంత్రి మాట్లాడారు. మత్తు పదార్థాలు వాడకాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ప్రస్తుత కాలంలో గంజాయి డ్రగ్స్ వంటి అలవాట్లకు యువత బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు.



# మాదకద్రవ్యాలు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

వరంగల్ జూన్ 26 (నమస్తే ఉదయం బ్యూరో): మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని ఎంజీఎం సర్కిల్ నుంచి పోచం మైదాన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ అంకిత్ కుమార్ పాల్గొని జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని కోరారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17(నమస్తే ఉదయం) ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ వైద్యాధికారులకు సూచించారు. గురువారం అదనపు కలెక్టర్ వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినిసందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, ఏమేమి సౌకర్యాలు ఉన్నాయో తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిమాసింగ్ ఆసుపత్రిలోని రోగులు, ప్రసూతి వార్డులను సందర్శించి వైద్య సేవలు, సౌకర్యాలను నేరుగా తెలుసుకున్నారు. అదే విధంగా ఆసుపత్రికి వైద్య పరికరాలు అవసరం ఉ ందని, దీంతో పాటు కొన్ని చోట్ల మరమ్మతులు కూడా చేయించాలని వైద్యాధికారులు అదనపు కలెక్టర్ దృష్టికి తేగా, ఆసుపత్రికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. నర్సింగ్ కళాశాల కోసం భవనం కేటాయించాలని కోరగా, దీనికి అదనపు కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఫార్మసీని సందర్శించి ఆసుపత్రికి వచ్చే వారికి అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు ఆమె సూచించారు. అదనపు కలెక్టర్ వెంట మహేశ్వరం వైద్య కళాశాల సూపరిటెండెంట్ నాగేందర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ త్రివేణి, అడిషనల్ ప్రిన్సిపాల్ నాగమణి, వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి ఆర్ ఎంఓ జయమాల, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ హన్మంతరెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

# బీసీ వృత్తి కళాకారులను ప్రోత్సహించాలి

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్

జనగామ, జూన్ 26 (నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బీసీ వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన అమ్మక మహెూత్సవం ను ఈనెల 25వ తేదీ నుండి హైదరాబాద్ జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఐమాక్స్ సమీపంలోని ఓపెన్ గ్రౌండ్లో ప్రారంభమైనట్లు తెలిపారు. జూన్ 29వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఈ ప్రదర్శనలో కుమ్మరి, కమ్మరి, చేనేత, గీత కార్మిక, మేదరి, వడ్రంగి, పూసల తదితర వృత్తులకు చెందిన ఉత్పత్తులు ప్రదర్శించబడి విక్రయించ బడుతున్నాయని తెలియజేస్తూ వృత్తి ఆధారిత చేతివృత్తులకు ప్రోత్సాహం కల్పించడం, కళాకారులకు మార్కెట్ లభ్యత చేకూర్చడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జనగామ జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని బీసీ వృత్తి కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు.




ప్రతిజ్ఞ చేస్తున్న పీజీ సెంటర్ గద్వాల విద్యార్థులు

## మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరం

### పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 26(నమస్తే ఉదయం)యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, మై యంగ్ ఇండియా మహబూబ్ నగర్,మేర యువ భారత్‌జోగులాంబ గద్వాల్ జిల్లా ఆధ్వర్యంలో పీజీ సెంటర్ గద్వాలలో మాదకద్రవ్య వ్యసనం మరియు పదార్థ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగం ప్రాణాంతకమైనదని ప్రమాదమని, వాటి బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని ప్రిన్సిపాల్ సూచించారు.డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డా. మంగళగిరి శ్రీనివాసులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , మహిళా శిశు, వికలాంగులు, దివ్యాంగు ల శాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ గ్రూప్, మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఏఎల్డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు మెడల్స్ ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సునంద, డీసీపీవో ఇన్చార్జి నరసింహ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

## అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరు చేయాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 26 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు వెంటనే నిధులను మంజూరు చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి నిధులు కావాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో సమస్యలపై పరిష్కారమే ధ్యేయంగా స్థానిక కార్పొరేటర్లు తో కలిసి గత నెల రోజులుగా నియోజకవర్గం లోని అన్ని డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్లతో కలిసి పాదయాత్ర చేశారు. దానిలో ప్రధానంగా కాలనీలలోని సమస్యలను మంచినీటి సమస్యలను స్థానికులను, అసోసియేషన్ సభ్యులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రతి డివిజన్ లో రోడ్ల, డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి పత్రం అందచేశారు. కూకట్ పల్లి సర్కిల్ రూ.1059 .30 లక్షల నిధులు %ఒ% మూసాపేట్ సర్కిల్ రూ.3490 . 50 లక్షల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కోరారు.

# అక్రమ సంబంధానికి అడ్డొస్తాడని..

## నిందితుల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్‌పీ టి.శ్రీనివాస్ రావు


గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 26(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రానికి చెందిన నవ వరుడు అయిన ప్రైవేటు సర్వేయర్ హత్య కేసు మిస్టరీ వీడింది. రూ.2 లక్షలు సుపారీ ఇచ్చి మర్డర్ చేయించినట్టు తేలింది. అక్రమ సంబంధానికి అడ్డు పడుతున్నా డని తన భర్తను అంతమొందించాలనుకుంది.. ప్రియుడితో కలిసి పథకం వేసింది. ఈక్రమంలో రూ.2లక్షలు సుఫారీ ఇచ్చి భర్తను హత్య చేయించి కర్నూల్ జిల్లా పాణ్యం సమీపంలో నిర్మిస్తున్న కాలువ సమీపంలో మృతదేహాన్ని పాడేసి వెళ్లారు. మొదట నవ వరుడు కనిపించలేదని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గద్వాల పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జూన్ 21న మృతదేహాన్ని లభించడంతో దర్యాప్తును వేగవంతం చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేయర్ హత్య కేసులో 8 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఒక కారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, రూ 1,20,000 నగదు, 10 మొబైల్ ఫోన్ లు, జీపీఎస్ ట్రాకర్ స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు వెల్లడించారు.

#### తేజేశ్వర్ తో ఐశ్వర్య వివాహం

గద్వాల పట్టణం గంట వీధికి చెందిన గంట తేజేశ్వర్ (32) వృతిరీత్యా లైసెన్స్ సర్వేయర్. ఈ క్రమంలో కర్నూల్ జిల్లాకు చెందిన కల్లూరు కు చెందిన సుజాత కూతురు ఐశ్వరయ్య తో గత ఏడాది డిసెంబర్ తో ఎంగేజ్మెంట్ జరిగింది. మే 18న బీచుపల్లిలో తేజేశ్వర్, ఐశ్వర్యల వివాహం జరిగింది. గద్వాల పరిసర ప్రాంతాలలో కొనడానికి వ్యవసాయ భూములు కావాలని కర్నూల్ కు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు జూన్ 17న తేజేశ్వర్ ను సంప్రదించగా, వారు తేజేశ్వర్ ను ఓ కారులో ఎక్కించుకుని వెళ్లారు. తేజేశ్వర్ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జూన్ 21న పాణ్యం వద్ద గుర్తు తెలియని మృతదేహం లభించడంతో అది తేజేశ్వర్ దిగా గుర్తించారు. అప్పటికే తేజేశ్వర్ భార్య ఐశ్వర్యపై అనుమానాలు వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు ఐశ్వర్యతో పాటు తల్లి సుజాత ఫోన్ లు స్వాధీనం చేసుకుని కాల్ డేటా సేకరించారు. అక్రమ సంబంధాన్ని అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను సుఫారీ గ్యాంగ్ తో హత్య చేయించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

#### అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని..

గద్వాలకు చెందిన తేజేశ్వర్ (32) లైసెన్స్ సర్వేయర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో కర్నూల్ జిల్లాకు చెందిన కల్లూరు కు చెందిన సుజాత కూతురు ఐశ్వరయ్య తో గత ఏడాది డిసెంబర్ తో ఎంగేజ్మెంట్ జరిగింది. ఐశ్వర్య తల్లి సుజాత కర్నూల్ లో కన్ఫిమ్ హెూమ్ లోన్ లిమిటెడ్ బ్యాంక్( కెనరా బ్యాంక్ అనుబంధ సంస్థ) లో స్వీపర్ గా పని చేస్తుంది. అదే బ్యాంక్ లో మేనేజర్ గా పని చేస్తున్న వి.తిరుమలరావ్ సుజాత, ఐశ్వర్యలతో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్నారు.



హత్యకు వాడిన కత్తులు , సుపారి కి ఇచ్చిన నగదు.

గత డిసెంబర్ లో గద్వాలకు చెందిన తేజేశ్వర్ తో ఐశ్వర్యకు ఎంగేజ్మెంట్ జరిగింది. దీంతో ఐశ్వర్య, తిరుమల రావులు తేజేశ్వర్ ను హత్య చేయించాలని పథకం వేసుకున్నారు. అందులో భాగంగా కర్నూల్ కు చెందిన కుమ్మరి నాగేష్, చాకలి పరుషరాముడు లను ప్రధాన నిందితుడు తిరుమల రావు సంప్రదించాడు. అందుకు తగిన సుఫారీ అందజేస్తానని తెలియజేశాడు. తాను ప్రేమిస్తున్న ఐశ్వర్యకు గద్వాలకు చెందిన తేజేశ్వర్ తో ఎంగేజ్మెంట్ అయిందని, అతనిని ఏమైనా చేయాలని నాగేష్, పరుషరాముడులను కోరారు. తేజేశ్వర్ గురించి పూర్తి సమాచారం తెలుసుకున్న నిందితులు తమకు గద్వాల జిల్లాలో కొనడానికి వ్యవసాయ భూములు కావాలని తేజేశ్వర్ కు ఫోన్ లో సంప్రదించగా, వారికి అమ్మకానికి గల పొలాలు చూపెంచే వాడు. మరో వారంలో ఐశ్వర్య తేజేశ్వర్ ల వివాహం జరుగుతుందనే సమయంలో తేజేశ్వర్ ను హత్యకు వారు ప్లాన్ వేయడంతో బెడిసికొట్టింది. దీంతో తిరుమల రావ్ ఆదేశాల మేరకు నాగేష్ పరుషరాముడు లు ఎవరికి తెలియకుండా తేజేశ్వర్ బైక్ కు జీపీఎస్ అమర్చారు. ఆ లోపేమే 18న తేజేశ్వర్ తో ఐశ్వర్యకు వివాహం జరిగింది. ఆ తర్వాత తేజేశ్వర్ ను హత్య చేయాలని నాగేష్, పరుషరాముడులపై ఒత్తిడి తేవడంతో కర్నూల్ కు చెందిన చాకలి రాజు ముగ్గురు కలిసి కర్నూల్ లో రెండు కొడవళ్లు, ఒక కత్తి కొనుగోలు చేశారు. తేజేశ్వర్ కోసం గద్వాలలో గాలించగా ఫలించలేదు. దీంతో అప్పటికే బ్యాంక్ మేనేజర్ తిరుమల రావు గద్వాల పట్టణం జమ్మిచేడుకు చెందిన మోహన్‌ను సంప్రదించి తేజేశ్వర్ వివరాలు తెలుసుకునే వాడు. ఈ క్రమంలో జూన్ 17న కర్నూల్ నుండి వచ్చిన కుమ్మరి నాగేష్, చాకలి పరుషరాముడు, చాకలి రాజు ముగ్గురు కలిసి కారులో గద్వాలకు బయలుదేరారు. గద్వాలలోని కిష్టారెడ్డి బంగ్లాలలో సర్వేయర్ తేజేశ్వర్ ను కారులో ఎక్కించుకుని మొగిల్ రావు చెర్వులో ఒక పొలాని చూసి ఎర్రవల్లి చౌరస్తాలో టిఫిన్ చేశారు. తిరిగి గద్వాలకు వస్తున్న క్రమంలో దారిమధ్యలో పరుషరాముడు కొడవలితో తేజేశ్వర్ పై దాడి చేసి, గొంతు కోస్తుండగా, చాకలి రాజు కొడవలితో తేజేశ్వర్ తల, చేతులను నరికాడు. కుమ్మరి నగేష్ కత్తితో తేజేశ్వర్ ఎడమ వైపు పక్కలో పొడవగా తేజేశ్వర్ మృతి చెందాడని నిర్ధారించుకున్నారు. ఇట్టి విషయాన్ని బ్యాంక్ మేనేజర్ తిరుమలరావ్ కు తెలుపగా, ఆయన ఆదేశాలమేరకు మొదట పంచలింగాల వెంచర్ లో పూడ్చివేసేందుకు సిద్దంకాగ, ఎవరికైనా అనుమానం వస్తదేమో అనుకుని మృతదేహాన్ని పాణ్యం ఘాట్ వద్ద నిర్మిస్తున్న గాలేరు నగరి కెనాల్ కాలువ సమీపంలో పడేసి వెళ్లారు. అందుకుగాను బ్యాంక్ మేనేజర్ తిరుమల రావ్ తో ఆ ముగ్గురు కలిసి రూ.2లక్షలు తీసుకొని



హత్య కోసం వాడిన కారు

ఎవరి ఇంటికి వాళ్లు వెళ్లారు.

#### కనిపించడం లేదని ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

ఎప్పటిలాగే జూన్ 17న గద్వాలకు చెందిన తేజేశ్వర్ సర్వే పనుల మీద బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఎక్కడ వెతికినా ఆచూకి లభ్యం కాకపోవడంతో గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో తేజేశ్వర్ అన్న తేజవర్ధన్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న గద్వాల టౌన్ పోలీసులు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు, గద్వాల డీఎస్పీ వై.మొగిలయ్య స్వీయ పర్యవేక్షణలో గద్వాల సీఐ టంగుటూరు శ్రీను ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. జూన్ 21న కర్నూల్ జిల్లా పాణ్యం సమీపంలో గుర్తుతెలియని మృతదేహం లభించగా అది గద్వాలకు చెందిన తేజేశ్వర్ దిగా గుర్తించారు. హత్యకు గల కారణాలపై గద్వాల పోలీసులు ఆరా తీశారు. అక్రమ సంబందానికి అడ్డు వస్తున్నాడని నెపంతో తేజేశ్వర్ ను భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమలరావ్ కలిసి హత్య చేయించారని నిర్ధారించారు. దీంతో సిసి కెమెరాలు, ఇతర సాంకేతిక నైపుణ్యం ఆధారంగా ప్రధాన నింధితులు బ్యాంక్ మేనేజర్ తిరుమల రావ్, కుమ్మరి నాగేష్, చాకలి పరుషరాముడు, చాకలి రాజు లను గురువారం పుల్లూర్ చెక్ పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి స్టేట్మెంట్ ఆధారంగా హత్యకు ప్లాన్ వేసిన తేజేశ్వర్ భార్య ఐశ్వర్యను గద్వాలలో, సహకరించిన మోహన్ ను జమ్మిచేడులో, తిరుపతయ్య, సుజాతలను కర్నూల్ లో అరెస్టు చేశారు. నిందితుల నుండి ఒక కారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, రూ. 1,20,000 నగదు, 10 మొబైల్ ఫోన్ లు, జీపీఎస్ ట్రాకర్ , నిందితుల కొత్త బట్టలు, బ్యాగ్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు.

#### పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ...

రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసును అతి తక్కువ సమయంలో ఛేదించడం లో ప్రతిభ చూపిన గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్, రూరల్ ఎస్సై శ్రీకాంత్, ధరూర్ ఎస్సై కొండా శ్రీ హరి, మల్దకల్ ఎస్సై నందికర్, గట్టు ఎస్సై మల్లేష్, ఐటీ సెల్ ఎస్సై షకూర్, పి.ఎస్సైలు స్వాతి, తేజేశ్విని, సిబ్బంది చంద్రయ్య, రాజు యాదవ్, రామకృష్ణ, కిరణ్ కుమార్, వీరేశ్,రవి కుమార్, కార్తీక్‌లను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు క్యాష్ రివార్డ్ తో ప్రత్యేకంగా అభినంధించారు.

# ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్దిలేదు



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లు



జూరాల ప్రాజెక్టు ను పరిశీలిస్తున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

### జూరాల ప్రాజెక్టు ను సందర్శించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 26(నమస్తే ఉదయం)గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో సాగునీటిప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరందించి సస్యశ్యామలం చేశామని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై చిత్త శుద్దిలేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులోని తొమ్మిదో నెంబర్ గేట్ రోప్ తెగిపోయిందని వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో గురువారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సి.లక్ష్మారెడ్డి ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రాంమోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు జూరాల ప్రాజెక్టును అకస్మికంగా సందర్శించారు. డ్యాంకు వస్తున్న వరద నీటిని, డ్యాం గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్న వరద నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డికి సాగు నీటి ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందన్నారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉదృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని హితవు పలికారు. జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండడం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని, జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రాజెక్టు సందర్శించిన వారిలో గద్వాల బీఆర్ఎస్ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, నాయకులు గాజుల పాడు రాఘవేంద్ర రెడ్డి, మోనేష్ ఆత్మకూర్ బీఆర్ఎస్ మండల నాయకులు రవికుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733